ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 11.07.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. **ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూజీలాండ్ పర్యటన సందర్భంగా రెండు దేశాల మధ్య సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యం హోదాకి పెంచారు..**
2. **సంప్రదాయ రక్షణ సామర్థ్యాలను, ఆధునిక సాంకేతికతతో కాలబోసి సన్నద్ధ సాయుధ దళాలను తయారు చేస్తున్నామని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.**
3. **ఈరోజు ప్రపంచ జానాభా దినోత్సవం జరుపుకుంటున్నారు.**
4. **లార్డ్స్ క్రికెట్ టెస్ట్ మ్యాచ్ లో ఈ రోజు ఆట రెండో రోజున ఇంగ్లండ్ 1 వికెట్ నష్టానికి 21 పరుగులతో మొదటి ఇన్నింగ్స్ batting పునఃప్రారంభిస్తుంది. వింబుల్డన్ టెన్నిస్ మహిళల సింగిల్స్ ఫైనల్ పోటీ ఈరోజు Czechia కి చెందిన Karolína Muchová తమ దేశానికే చెందిన Linda Noskováతో తలపడతారు.**

-------------------------

**INDIA-NZ JOINT STATEMENT**

ఆక్లాండ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆయన న్యూజిలాండ్ ప్రతిరూపం క్రిస్టోఫర్ లక్సన్ మధ్య జరిగిన చర్చల అనంతరం భారత్, న్యూజిలాండ్ దేశాలు ఈరోజు తమ బంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యానికి అప్‌గ్రేడ్ చేశాయి 2030 నాటికి తమ వార్షిక ద్వైపాక్షిక వస్తు సేవల వాణిజ్యాన్ని రెట్టింపు చేసి 35,000 కోట్ల రూపాయలకు చేర్చాలని ఐదేళ్ల లక్ష్యంగా నిర్దేశించుకున్నాయి. ప్రధానమంత్రి న్యూజిలాండ్ పర్యటనపై ఆక్లాండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో విదేశాంగ శాఖ తూర్పు విభాగ కార్యదర్శి రుద్రేంద్ర టాండన్ ఈ

వివరాలను పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఈ సమావేశం ద్వారా పలు నిర్దిష్ట ఫలితాలు వచ్చాయని, వాటిలో ముఖ్యంగా రాబోయే నాలుగు ఏళ్లలో సంబంధాలను విస్తరించడానికి ఒక రోడ్‌మ్యాప్, ఇండో-పసిఫిక్ సముద్ర సహకారాన్ని పెంపొందించడానికి ఒక విధివిధానం  భారత నౌకాదళం, న్యూజిలాండ్ డిఫెన్స్ ఫోర్స్ మధ్య పరస్పర లాజిస్టిక్స్ మద్దతు ఒప్పందం ఉన్నాయని తెలిపారు. చర్చల అనంతరం విడుదల చేసిన ఉమ్మడి ప్రకటనలో ఇరువురు నేతలు ఇండో-పసిఫిక్ ప్రాంతంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారని, స్వేచ్ఛా, బహిరంగ  శ్రేయస్కరమైన ప్రాంతం కోసం తమ ఉమ్మడి నిబద్ధతను పునరుద్ఘాటించారని పేర్కొన్నారు.

## S/B - TANDON

సార్వభౌమాధికారం, ప్రాంతీయ సమగ్రత  నిబంధనలతో కూడిన అంతర్జాతీయ వ్యవస్థను కాపాడటం యొక్క ప్రాMYఖ్యతను కూడా వారు నొక్కి చెప్పారు. ఇరువురు ప్రధానమంత్రులు అంతర్జాతీయ చట్టాలకు, ముఖ్యంగా 1982 ఐక్యరాజ్యసమితి సముద్ర చట్టాల కన్వెన్షన్‌కు అనుగుణంగా నౌకాయాన స్వేచ్ఛ, విమాన ప్రయాణ స్వేచ్ఛ  సముద్రాల ఇతర చట్టబద్ధమైన ఉపయోగాల కోసం పిలుపునిచ్చారు. ఇండో-పసిఫిక్‌లో సహకారాన్ని పెంచడంపై దృష్టి సారించడంలో భాగంగా ఇరు పక్షాలు సహకారం, సమన్వయం  సమాచార మార్పిడిని బలోపేతం చేయడానికి సముద్ర భద్రతా చర్చలను ఏర్పాటు చేయడానికి అంగీకరించాయి. సమతుల్యమైన, సమగ్రమైన  పరస్పర ప్రయోజనకరమైన భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ముగియడం  దానిపై సంతకాలు చేయడాన్ని ఇరువురు నేతలు స్వాగతించారు. ఈ ఒప్పందం త్వరగా అమలులోకి వచ్చేలా  సమర్థవంతంగా అమలయ్యేలా కలిసి పనిచేయడానికి ఇరు దేశాలు అంగీకరించాయి. పశ్చిమ ఆసియా ఘర్షణపై మోదీ, లక్సన్‌లు చర్చిస్తూ అక్కడ ఉద్రిక్తతలు మళ్లీ పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు  అన్ని పక్షాలు సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను తగ్గించాలని, పౌరుల రక్షణను నిర్ధారించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ప్రతినిధుల స్థాయి చర్చల్లో ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ తన న్యూజిలాండ్ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలలో ఒక చారిత్రాత్మక

మైలురాయి అని   ఇది ఇరు దేశాల మధ్య బంధానికి సరికొత్త వేగాన్ని ఇస్తుందని అన్నారు. ఆ తర్వాత ప్రధానమంత్రి మోదీ  న్యూజిలాండ్ ప్రధాని ఆక్లాండ్‌లో జరిగిన ఇండియా-న్యూజిలాండ్ బిజినెస్ ఎంగేజ్‌మెంట్ 2026 కార్యక్రమంలో పాల్గొన్నారు, ప్రధాని మోదీ ఈరోజు ప్రవాస భారతీయుల భారీ సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

**S/B – PM MODI**

**NSD**

---------------------------

**AMIT SHAH**

దేశ తీరప్రాంత భద్రతను అభేద్యంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్  జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో కలిసి 'బ్యూరో ఆఫ్ పోర్ట్ సెక్యూరిటీ' (BoPS) స్థాపనలో సాధించిన పురోగతిని సమీక్షిస్తూ షా ఈ వ్యాఖ్యలు చేశారు. ఓడరేవుల భద్రతను కేవలం గుర్తింపు (లైసెన్స్) పొందిన ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలకు మాత్రమే అప్పగించాలని,  కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం ద్వారా శిక్షణ పొందిన సిబ్బందిని మాత్రమే అక్కడ మోహరించాలని హోంమంత్రి పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**INS MAHENDRAGIRI:**

సాంప్రదాయ రక్షణ సామర్థ్యాలు  అధునాతన సాంకేతికతలు రెండింటినీ బలోపేతం చేయడం ద్వారా భారతదేశం ఒక బలమైన, స్వయంసమృద్ధి గల  భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే రక్షణ దళాన్ని నిర్మిస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు తెలిపారు. భవిష్యత్తులో జరిగే యుద్ధాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను ఉపయోగించవచ్చని, అయితే అంతిమంగా జాతీయ సంకల్పం, ధైర్యసాహసాలు గల సైనికులు సమర్థవంతమైన సైనిక శక్తి ద్వారానే వాటిని గెలవగలమని ఆయన అన్నారు. ఈరోజు విశాఖపట్నంలో జరిగిన ప్రాజెక్ట్ 17A ఆరవ స్వదేశీ స్టెల్త్ ఫ్రిగేట్ 'ఐఎన్ఎస్ మహేంద్రగిరి' ప్రవేశోత్సవ (కమిషనింగ్) కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. ఈ యుద్ధనౌక చేరిక

భారతదేశ సముద్ర శక్తిని  స్వదేశీ రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడంలో మరొక మైలురాయి అని ఆయన అన్నారు. దాదాపు ఏడాదిన్నర కాలంలోనే ఆరు ఫ్రంట్‌లైన్ యుద్ధనౌకలను భారత నౌకాదళంలోకి చేర్చుకోవడం దేశం నౌకానిర్మాణ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుందని రక్షణ మంత్రి పేర్కొన్నారు. భారతదేశం రక్షణ దిగుమతులపై ఆధారపడే స్థితి నుండి తన స్వంత ప్రజల నైపుణ్యాలు  ఆవిష్కరణల ద్వారా అధునాతన సైనిక ప్లాట్‌ఫారమ్‌లను ఉత్పత్తి చేసే స్థాయికి చేరుకుందని ఆయన చెప్పారు.

**S/B - RAJNADH SINGH**

ఆత్మనిర్భర్ భారత్ చొరవ యొక్క విజయాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఐఎన్ఎస్ మహేంద్రగిరిలో 75 శాతానికి పైగా స్వదేశీ పరికరాలతో నిర్మించబడిందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ యుద్ధనౌక గగనతలం, సముద్ర ఉపరితలం  సముద్ర గర్భంలో వచ్చే ముప్పులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని కలిగి ఉందని, ఇది హిందూ మహాసముద్ర ప్రాంతంలో భారతదేశ సముద్ర భద్రతను  కార్యాచరణ పరిధిని (operational reach) గణనీయంగా బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు.

**NSD**

---------------------------

**WORLD POPULATION DAY**

ఈరోజు ప్రపంచ జనాభా దినోత్సవం. ప్రతి సంవత్సరం జూలై 11న జరుపుకునే ఈ రోజు, పెరుగుతున్న జనాభా వల్ల తలెత్తే సవాళ్లు  అవకాశాలను ప్రముఖంగా తెలియజేస్తుంది. జనాభా సంబంధిత ఆందోళనలను పరిష్కరించడానికి  సుస్థిర భవిష్యత్తు వైపు అడుగులు వేయడానికి ఇది ఒక రిమైండర్ లాంటిది. 1989లో అప్పటి united nations అభివృద్ధి కార్యక్రమం గవర్నింగ్ కౌన్సిల్ ద్వారా ప్రపంచ జనాభా దినోత్సవం ప్రారంభించారు. జనాభా సమస్యలు  పర్యావరణం, అభివృద్ధికి వాటితో ఉన్న సంబంధాలపై అవగాహనను పెంపొందించడానికి ఈ దినోత్సవాన్ని నిరంతరం జరపాలని డిసెంబర్ 1990లో ఐక్యరాజ్యసమితి సాధారణ సభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సంవత్సరం ప్రపంచ

జనాభా దినోత్సవం యొక్క ఇతివృత్తం - "ఈనాడు భవిష్యత్తు కోసం - యువత యొక్క ఆశలు ఆకాంక్షలను సాకారం చేయడం

**NSD**

---------------------------

**WOMEN'S CRICKET TEST**

మహిళల క్రికెట్‌లో, లండన్‌లోని లార్డ్స్ మైదానంలో జరుగుతున్న చారిత్రాత్మక తొలి మహిళల టెస్ట్ మ్యాచ్ రెండవ రోజున, ఇంగ్లాండ్ జట్టు 21/1 ఓవర్‌నైట్ స్కోరుతో తమ మొదటి ఇన్నింగ్స్ ఆటను కొనసాగించనుంది. ఈ రోజు ఆట భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3:30 గంటలకు ప్రారంభం కానుంది. భారత జట్టు తన మొదటి ఇన్నింగ్స్ లో 285 పరుగులు చేసింది. . అంతకుముందు, స్మృతి మంధాన 83 పరుగులు చేయగా, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ దీప్తి శర్మ ఇద్దరూ అర్ధసెంచరీలతో రాణించడంతో భారత్ తొలి ఇన్నింగ్స్ 285 పరుగుల వద్ద ముగిసింది.

**NSD**

---------------------------

**FIFA**

ఫిఫా ప్రపంచకప్‌లో, నిన్న రాత్రి అమెరికాలోని ఇంగిల్‌వుడ్‌లో గల లాస్ ఏంజెల్స్ స్టేడియంలో జరిగిన రెండవ క్వార్టర్ ఫైనల్‌లో స్పెయిన్ 2-1 తేడాతో బెల్జియంను ఓడించి సెమీఫైనల్లో తన స్థానాన్ని ఖరారు చేసుకుంది. అంతకుముందు బోస్టన్‌లో జరిగిన మొదటి క్వార్టర్ ఫైనల్‌లో ఫ్రాన్స్ 2-0 తేడాతో మొరాకోపై సునాయాస విజయం సాధించి సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. మిగిలిన క్వార్టర్ ఫైనల్స్‌లో, ఈ రాత్రి మయామి గార్డెన్స్‌లో నార్వే జట్టు ఇంగ్లాండ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 2:30 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

---------------------------

**WIMBLEDON-WOMEN'S SINGLES**

వింబుల్డన్ టెన్నిస్‌లో, ఈరోజు లండన్‌లో జరగనున్న మహిళల సింగిల్స్ ఫైనల్‌లో చెకియా దేశానికి చెందిన కరోలినా ముచోవా తన తోటి దేశస్థురాలు లిండా నోస్కోవాతో తలపడనుంది.

రేపు జరగనున్న పురుషుల సింగిల్స్ ఫైనల్ పోరులో ప్రపంచ నంబర్ 1 జాన్నిక్ సిన్నర్, జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెవ్‌తో తలపడనున్నారు.

**NSD**

--------------------------

**INDIA-NZ JOINT STATEMENT**

India and New Zealand today elevated their ties to a strategic partnership and set a five-year target to double their annual bilateral trade in goods and services to 35,000 crore rupees by 2030 following talks between Prime Minister Narendra Modi and his New Zealand counterpart Christopher Luxon in Auckland. Secretary East Rudrendra Tondon shared this in Auckland while addressing the special briefing on Prime Minister's visit to New Zealand. **BYTE-RUDRENDRA TONDON** The meeting yielded several concrete outcomes. Key among them were a roadmap to expand ties in the next four years, a framework for enhancing Indo-Pacific maritime cooperation, and a reciprocal logistics support pact between the Indian Navy and the New Zealand Defence Force. A joint statement following the talks noted that both leaders exchanged views on the Indo-Pacific, reaffirming their shared commitment to a free, open, and prosperous region. They also emphasised the importance of safeguarding sovereignty, territorial integrity, and the rules-based international order. The two Prime Ministers called for freedom of navigation and overflight, and other lawful uses of the seas, in accordance with international law, particularly the 1982 United Nations Convention on the Law of the Sea. In line with their focus on boosting cooperation in the Indo-Pacific, the two sides also agreed to establish a maritime security dialogue to strengthen cooperation, coordination and information exchange. The two leaders welcomed the conclusion and signature of a balanced, comprehensive and mutually beneficial India-New Zealand Free Trade Agreement (FTA). **Modi bite** They agreed to work together to ensure its early entry into force and effective implementation. The joint statement said, Mr Modi and Mr Luxon, delving into the West Asia conflict, expressed concern over renewed escalation of tensions and called upon all parties to exercise restraint, de-escalate tensions, and ensure protection of civilians. They called for full restoration of freedom of navigation and the global flow of commerce through the Strait of Hormuz, while opposing any constraints on shipping.

Later in the day, Prime Minister Modi and his New Zealand counterpart participated in the India–New Zealand Business Engagement 2026 event in Auckland, where both leaders reaffirmed their commitment to strengthening economic ties between the two countries. Modi will address a large gathering of the Indian Diaspora today.

Union Home Minister **Amit Shah** has said, the government is firmly committed to making the country's coastal security unbreachable. Mr Shah made the remarks while reviewing the progress made in the establishment of the Bureau of Port Security (BoPS) along with Union Minister for Ports, Shipping and Waterways Sarbananda Sonowal. The Home Minister said, only licensed private security agencies should be entrusted with port security, and only personnel trained by the Central Industrial Security Force (CISF) should be deployed.

**INS MAHENDRAGIRI:** Defence Minister Rajnath Singh has said today that India is building a strong, self-reliant and future-ready defence force by strengthening both conventional defence capabilities and advanced technologies. He said future wars may employ Artificial Intelligence and other emerging technologies, but they will ultimately be won by national resolve, courageous soldiers and capable military power. The Defence Minister said technology and conventional military strength complement each other, and India is committed to excelling in both under the vision of Aatmanirbhar Bharat. Mr Rajnath Singh was addressing the commissioning ceremony of the INS Mahendragiri, the sixth Project 17A indigenous stealth frigate, into the Eastern Fleet at Visakhapatnam today. He said the commissioning marks another milestone in strengthening India's maritime power and indigenous defence capability. The Defence Minister said the induction of six frontline warships into the Indian Navy within about one and a half years reflects the country's expanding shipbuilding capability,

**WORLD POPULATION DAY:** Today is World Population Day. Observed every year on 11th July, the day highlights the challenges and opportunities caused by the rising population. It is a reminder to address population-related concerns and work towards a sustainable future. Established in 1989 by the then-Governing Council of the United Nations Development Programme (UNDP), World Population Day aims to draw attention to the urgency and importance of population issues. In December

1990, the United Nations General Assembly adopted a resolution to continue observing the day to enhance awareness of population issues and their links to the environment and development. The theme for this year's World Population Day is Realizing the hopes and aspirations of young people - today and for the future.

**WOMEN'S CRICKET TEST:** In Women's Cricket, England will resume their first inning play at the overnight score of 21 for 1 on Day 2 of inaugural Women's Test at Lord's in London today, in reply to India's total of 285. The play is schedule to commence at 3:30 PM Indian Standard Time. On the opening day, England batted for 11 overs in the final session before stumps were drawn. Maia Bouchier and Heather Knight were on the crease at the end of the day's play after the Hosts lost opener Tammy Beaumont. Earlier, Smriti Mandhana struck a stylish 83 while skipper Harmanpreet Kaur and Deepti Sharma both contributed fifties as India's first innings folded at 285. Sophie Ecclestone picked up 3 wickets while Mady Villiers, Issy Wong and Mady Villiers scalped 2 wickets each for the hosts.

In the **FIFA World Cup**, Spain has booked its place in the semi-finals, defeating Belgium 2-1 in the second quarter-final at Los Angeles Stadium in Inglewood, United States last night. Earlier, France advanced to the semi-finals with a comfortable 2-Nil victory over Morocco in the first quarter-final in Boston. In the remaining quarter-finals, Norway will face England at Miami Gardens tonight. The match will begin at 2:30 a.m. Indian Standard Time

**IMBLEDON-WOMEN'S SINGLES:** In Wimbledon Tennis, Czechia's Karolína Muchová will face compatriot Linda Nosková in the Women's Singles final in London today. The stage is also set for Men's Singles final tomorrow, where World No. 1 Jannik Sinner will face Germany's Alexander Zverev.